క్లుప్తంగా

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం సూరేపల్లి పంచాయతీ పరిధిలోని వేమవరంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థలు (పెదలంక సమితి) ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ధారా నాయణమూర్తి బుధవారం తెలిపారు. ఫోకస్ ఐ హాస్పిటల్ (రేపల్లె) సహకారంతో స్థానిక శ్రీ సత్యసాయి భజన మండలి ప్రాంగ ణంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

తీరిన తాగునీటి వెతలు



భట్టిప్రోలు: భట్టిప్రోలు విశ్వేశ్వర నగర్ కొత్త కాలనీ వాసుల సౌకర్యార్థం పంచాయతీ ఆధ్వ ర్యంలో గతంలో ఏర్పాటు చేసిన మూడు తాగు నీటి కుళాయిలను గురువారం సర్పంచ్ దారా రవికిరణ్మయి ప్రారంభించారు. ఈ కాలనీ ఏర్పాటు అయిన తరువాత కాలనీ వాసుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలి పారు. తాగునీటి కుళాయిలను సర్పంచ్ కిర ణ్మయి ప్రారంభించి మహిళలకు బిందెలతో నీళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దారా చెన్నయ్య, పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబాలకు వంద రోజులు పని కల్పించాలి



వేమూరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని ఏపీడీవో సీహెచ్ సువార్తమ్మ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాల యంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రియల్, మే, జూన్ నెలల్లో ఎం డలు తీవ్రంగా ఉంటాయని పని ప్రదేశంలో కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నీడ వసతి, మంచి నీటి సౌకర్యం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పని ప్రదేశంలో ఉండాలని ఆదేశించారు.ఎంపీడీవో ఉపాధి పనులపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆమె ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి రావు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన



చెరుకుపల్లి: సినీనటుడు రామ్‌చరణ్‌తేజ్ జన్మ దినం సందర్భంగా మండల కేంద్రమైన చెరు కుపల్లిలో అభిమాన సంఘం ప్రతినిధి యన్నం నాని ఆధ్వర్యంలో మెగా అభిమానులు బుధవారం ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రసన్నాంజనేయస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పారి శుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజే శారు. అన్నదానం, మజ్జిగ పంపిణీ చేసి 50 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమం లో చిరంజీవి ఫ్యాన్స్ నాయకులు నాంచా రయ్య, తేజ, పూల సాంబయ్య, ఉదయ్, చిన్న, కొండ, పృథ్వి, రమేష్, సాయి తది తరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య



వేజండ్ల (చేబ్రోలు): కుటుంబ సమస్యల కారణంగా ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో బుధవారం జరిగింది. చేబ్రోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేజండ్ల దళితవాడ ప్రాంతానికి చెందిన వనజా రాణి(29)కి, నరసరావుపేట మండలం కోమ టివారిపాలెంకు చెందిన వడియాల శరత్ బాబుతో గత నెల 12వ తేదీన వివాహం జరిగింది. గుంటూరు, వడ్లమూడి గ్రామాల్లోని ప్రైవేటు వైద్యశాలల్లో వనజారాణి ఫార్మాసిస్ట్‌గా పనిచేసింది. వివాహానంతరం ఇంటి వద్దనే ఉం టున్న వనజారాణి బుధవారం ఉదయం వేజం డ్లలోని ఇంటిలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకుంది. మృతురాలి భర్త శరత్‌బాబు రైల్వేగేట్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. పెళ్లి జరిగి రెం డు నెలలు కూడా గడవక ముందే కుమార్తె ఆత్మ హత్య చేసుకొని మృతి చెందటంతో తల్లిదం డ్రులు, బంధువులు, కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నారు. మృతురాలి తండ్రి వేజండ్ల సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించారు.

సీఎం జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్
- బలుసులపాలెంలో ఇంటింటి ప్రచారం



బలుసులపాలెం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ ఈవూరి గణేష్, కేశవతి

చెరుకుపల్లి: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఆశ యాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని వైఎ స్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. 'సిద్ధం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని బలుసులపాలెం గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వ హించి మాట్లాడారు. రాష్ట్రంలో విపత్కర పరిస్థి తులు నెలకొన్నా మడమ తిప్పక పేద ప్రజలలో ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు నిలిచి పోకుండా ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి సంక్షేమ ఫలాలను అందించారన్నారు. విద్యావై ద్యానికి పెద్దపీట వేస్తూ వేలాది కోట్ల నిధులు వ్యయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ సం దర్భంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ ఈవూరి దంపతులకు గ్రామస్తులు హారతులు పట్టా రు.డాక్టర్ కేశవతి, డాక్టర్ సృజన్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటరు చేతిలో వజ్రాయుధం ఓటు

డీఆర్‌డీఏ పీడీ పిచ్చిరెడ్డి



ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న పీడీ పిచ్చిరెడ్డి, అధికారులు

కర్లపాలెం: ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రజల చేతిలో ఉన్న ఓటు వజ్రాయుధం లాంటిదని డీఆర్‌డీఏ పీడీ, స్వీప్ నోడల్ అధికారి పిచ్చిరెడ్డి అన్నారు. కర్లపాలెం వైఎస్సార్ క్రాంతిపథం కార్యా లయంలో బుధవారం ఓటు హక్కుపై డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పీడీ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చగల సమర్థవంతమైన నాయకు లను ప్రజలు తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా తమకు మేలు చేయగల నాయకులను గుర్తించి ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచిం చారు. 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులంద రికీ ఓటు పొందే హక్కు ఉందని అర్హులందరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ సుబ్బారావు, ఎస్ఐ జనార్ధ న్, జోయిబాబు, ఏపీఎం శ్రీనివాసరావు, కార్య దర్శి ఎం.శ్రీనివాసరావు డ్వాక్రా సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో కాంగ్రెస్ నేత విశ్వేశ్వరరావు చేరిక



విశ్వేశ్వరరావుకు వైఎస్సార్ సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వరికూటి

కూచిపూడి(వేమూరు): అమర్తలూరు మండలం మూల్పూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మూల్పూరు విశ్వేశ్వరరావు కూచిపూడి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ కార్యద ర్శిగా పని చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కాం గ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబే డ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడి బొడ్డున ఏర్పాటు చేయడం, పేదలకు, దళితలకు పార్టీలో ఇస్తున్న గౌరవానికి ఆకర్షితుడనై వైఎస్సార్ సీపీలో చేరడం జరిగిందని ఆయన చెప్పారు. వరి కూటి అశోక్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యలవర్తి సురే ష, మోదుకూరి హరిబాబు, బ్రహ్మ రెడ్డి, కోళ్లపూడి అశోక్, సీతయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోన తోనే బాపట్ల అభివృద్ధి

పిట్టలవానిపాలెం: బాపట్ల జిల్లా అభివృద్ధి కోన రఘుపతితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ నాయకులు, బాపట్ల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి తనయుడు కోన నిఖిల్ అన్నారు. మండలంలోని కోమలి గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఎన్ని కలకు వెళ్తున్నట్లు తెలిపారు.బాపట్ల జిల్లాను సాధించడంతో పాటు వైద్య కళాశాలను సైతం బాపట్లలో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన శాసన సభ్యులు కోన రఘుపతిని మూడవ సారి ఆశీర్వదించాలని కోరారు. ఏప్రియల్ 19న ఎమ్మెల్యే అభ్యర్థిగా కోన రఘుపతి నామినేష న్‌ను దాఖలు చేయనున్నారని తెలిపారు. బాప ట్ల జిల్లా అభివృద్ధి మరింత ముందుకు వెళ్లాలం టే ఎమ్మెల్యేగా కోన రఘుపతిని గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కోన రఘుపతిని గెలి పించాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీని వాసరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు అహ్మద్ హుస్సేన్, బాజిరెడ్డి, భవనంవారిపాలెం ఎంపీ టీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సింధు, మర్రెడ్డి స్వర్ణకుమార్ రెడ్డి, మోదుగుల ప్రభాకర్‌రెడ్డి తది తరులు ఉన్నారు.

ఈతేరులో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే కోన రఘుపతి



ఈతేరులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: ఈతేరులో సంక్షేమం వెల్లువలా ప్రవహిం చిందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొ న్నారు. ఈతేరు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోన రఘుపతి చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటు వేయాలని కోరారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలు కోనకు వివరించారు. సంక్షేమ పథకాలు అమలు జరిగిన తీరును వివరించారు. పింఛన్ పంపిణీ, చేదోడు, రైతు భరోసా వంటి కార్యక్రమాలు తమకు ఎంతో సంతృప్తి నిచ్చాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మం డల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, నాయకులు మోర్ల సముద్రాలగౌడ్, గంగిశెట్టి రత్తయ్య, కుర్రా రాంబాబు, కటికల యోహోషువా, గవిని కృష్ణ మూర్తి, వడ్డిముక్కల డేవిడ్ తదితరులు పాల్గొ న్నారు.

సంక్షేమ ప్రదాత జగనన్నకు మద్దతుగా నిలుద్దాం

సినీ రచయిత కోన వెంకట్



శ్రీరామ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోన వెంకట్

కర్లపాలెం: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జర గాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని ప్రముఖ సినీ రచయిత, నిర్మాత, వైఎస్సార్ సీపీ నాయకులు కోన వెంకట్ అన్నారు. వైఎస్సార్ సీపీ బాపట్ల అసెంబ్లీ అభ్యర్థి కోన రఘుపతి, పార్లమెం టు అభ్యర్థి నందిగం సురేష్‌లకు మద్దతుగా బుధ వారం కోన వెంకట్ వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి శ్రీరామ్‌నగర్, తిమ్మారెడ్డిపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి అనుమతి తీసుకుని ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ఎన్నికల కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైఎ స్సార్ సీపీ నాయకులు పందరబోయిన సుబ్బారావు, అమీర్‌బేగ్, అక్కల శ్రీనివాసరెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు, మరకా పెద వెంకటేశ్వర్లు, ఆసిఫ్ అలీ, గొర్ల సుబ్బారావు, ఆట్ల నాగేశ్వరరెడ్డి, మరుప్రోలు శివారెడ్డి, పులుగు మునిచంద్రారెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన తప్పనిసరి

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

బాపట్ల: ఆంగ్లభాషపై పట్టు, జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు విద్యార్థుల జీవితానికి కీలకమని ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. బాపట్ల పాలిటెక్నిక్ కళాశాలలో గడిచిన నెల రోజులుగా బెం గుళూరుకు చెందిన యూనెక్స్ శిక్షణ ముగింపు కార్య క్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వాడుక భాషతో పాటు ఆంగ్లభాషపై కూడా పట్టు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేంజ్ మేకర్ కె.రామకృష్ణ, ఎం.ఆనంద్, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివా సరావు, సెక్రటరీ మానం నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామోహ్మనరావు, దిలీప్, కార్యదర్శి కొమ్మినేని హరిపద్మ ప్రసాద్, ట్రెజరర్ రామకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

అతిసారం నివారణకు ప్రత్యేక బృందాలు



బాపట్ల: బాపట్ల మండలం పిన్నిబోయినవారి పాలెంలో అతిసారంతో బాధ పడుతున్న రోగు లను ప్రత్యేక వైద్య బృందం బుధవారం పరి శీలించారు. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ కృష్ణ, డాక్టర్ మల్లేశ్వరి, రీజినల్ డైరెక్టర్ శోభారాణి గ్రామాన్ని సందర్శించారు. గ్రామం లో వాంతులు, విరోచనలతో 23 మంది అనా రోగ్యంతో బాధపడుతుండగా వారిలో 13 మం దికి స్వస్థత చేకూరిందని తెలిపారు. మిగిలిన 10 మందికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు.

అక్రమ మద్యం విక్రేత అరెస్ట్

గుంటూరు రూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని నల్లపాడు పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. సీఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుడంపాడు గ్రామంలో గోతం సంచిలో మద్యంబాటిల్స్ ఉంచి విక్రయాలకు పాల్పడుతున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేయగా వెంకటరెడ్డి అనే వ్యక్తి వద్దనుంచి 40 క్వార్టర్ బాటిల్స్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, అతన్ని అదుపులోకి తీసుకున్నామ న్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పిట్టలవానిపాలెం: బాపట్ల సమగ్ర శిక్ష అభియాన్ ఏఎస్ఓ తటవర్తి శ్రీనివాసరావు బుధవారం మం డల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఆర్పీలతో సమావేశం నిర్వహిం చారు. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు సీట్ల కొరకు రిజిస్ట్రేషన్‌ను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేటు, కార్పొ రేట్ విద్యా సంస్థల్లో 25 శాతం మేర సీట్లను కేటా యించి ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని అర్హత కలిగిన వారికి తెలియజేసి దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓ వి.వెంకటే శ్వరరావు, సీఆర్పీలు బొలగాని విజయ్, కమల, స్రవంతి, ములసయ్య తదితరులు ఉన్నారు.

వరిసాగులో నూతన విధానాలు పాటించాలి

అసోసియేట్ డీన్ డాక్టర్ వీ శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ శ్రీనివాసరావు

బాపట్ల: వరిసాగులో రైతులు తగు జాగ్రత్తలు తీసు కోవలసిన అవసరముందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు అన్నారు. వ్యవసాయ కళాశాల క్షేత్రంలో 'రైతు స్థాయిలో నాణ్యమైన వరి విత్తనోత్పత్తి' అను అం శంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ వరి ఉత్పాదకతను సాధిం చేందుకు రైతులు కృషి చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించే వ్యవసాయ విధానాన్ని అనుసరిస్తే ఉత్తమ ఫలితాలను సాధించ వచ్చని శిక్షణలో పాల్గొన్న బాపట్ల జిల్లా రైతులకు పలు సూచనలు చేశారు.అధిక దిగుబడులనిచ్చే వరి వంగడాల గురించి బాపట్ల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.కృష్ణవేణి తెలియజే శారు. సేద్య విభాగాధిపతి డాక్టర్ కే.చంద్రశేఖర్ వరిలో సాగు నీటి యాజమాన్యం గురించి వివరిం చారు. కళాశాల క్షేత్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. ప్రతిభశ్రీ వరిలో పోషకాల యాజమాన్యం, కలుపు నివారణ పద్ధతులను గురించి తెలియజేశారు. వ్యవ సాయ పరిశోధన స్థాన సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.సాంబశివరావు, డా.టి హరిత, బి.కిర ణ్మయి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు చౌకబారు విమర్శలు మానుకోండి

కోఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్



భట్టిప్రోలు జగనన్న కాలనీలో మాట్లాడుతున్న షేక్ సలీమ్

భట్టిప్రోలు: భట్టిప్రోలుకు చెందిన టీడీపీ నాయ కుడు తూనుగుంట్ల సాయిబాబా పోరుబాట పేరుతో అవాస్తవాలతో చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని కోఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్ గురువారం హితవు పలికారు. జగనన్న కాలనీలో అవినీతి జరిగిందంటూ తప్పుడు లెక్క లతో మిమర్శలు చేసి రాజకీయ పబ్బం గడుపు కుంటున్న టీడీపీ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాంట్రాక్టర్స్ అవతారమెత్తి వైఎస్సార్ సీపీ నాయకులు లబ్ధిదా రుల వద్ద ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నా రనే ఆరోపణలు అవాస్తవమని అన్నారు. దాదాపు ఏడుగురు కాంట్రాక్టర్లు కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తున్నారని లబ్ధిదారులు వారికి ఇష్టమొచ్చిన వ్యక్తితో ఇళ్ల నిర్మాణం చేయించుకుంటున్నారని అన్నారు. దాదాపు 120 ఇళ్లకు బెల్ట్ లెవల్ వరకు ఇళ్ల నిర్మాణాలు చేశామని అందులో ఏ ఒక్క లబి దారుడితో నైనా పనులు నాసిరకంగా ఉన్నాయని చెప్పించగలరా అని ప్రశ్నించారు. ఇకపై సాయిబాబా వైఎస్సార్ సీపీ జోలికి వస్తే సహిం చేది లేదని హెచ్చరించారు.

వైభవం.. ప్రతిష్టా మహోత్సవం

- మంచాలలో సీతా సమేత కోదండరామస్వామి ఆలయ నూతన ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట
- వేలాదిమందికి అన్నదానం



నూతన ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టా కార్యక్రమం

మంచాల(చేబ్రోలు): చేబ్రోలు మండలం మంచాల గ్రామంలోని సీతాసమేత కోదండరామస్వామి దేవాలయంలో బుధవారం నూతన ధ్వజస్తంభం , శిఖర ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం వైభవం గా జరిగింది. సుమారు రెండు వందల ఏళ్ల చరిత్ర కలిగిన కోదండరామస్వామి దేవస్థానం లోని ధ్వజస్తంభం జీర్ణోద్ధరణకు చేరింది. ఈ నేప థ్యంలో నూతన జీవ ధ్వజస్తంభాన్ని పండితులు ప్రతిష్టచేశారు. శిఖర మరియు కలశ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హోమాలు, ప్రత్యేక పూజలు, విశేష కార్యక్రమాలను చేపట్టారు. తుని పీఠా ధిపతి సచ్చిదానంద భారతీ తీర్థస్వామి ఆధ్వ ర్యంలో ప్రతిష్టా మహోత్సవం జరిగింది. పీఠాధిపతి అనుగ్రహభాషణం చేశారు. మంచాల పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో వేలాదిమందికి అన్న ప్రసాద వితరణ జరిగింది.

ఎన్నికల నియమావళి అమలులో నిర్లక్ష్యం



వేమూరు మండలంలో ముసుగు వేయని శిలాఫలకం

వేమూరు: ఎన్నికల కోడ్‌ను సక్రమంగా అమలు చేయాల్సిన గ్రామ స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ నెల 16 నుం చి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత వేమూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలా ఫల కాలకు ముసుగు వేశారు. తెలుగుదేశం పార్టీ అధి కారంలో ఉన్నపుడు అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు మాత్రం ముసుగు వేయలేదు. గ్రామ స్థాయిలో ఎన్నికల కోడ్ అమలు పట్ల సరైన శ్రద్ధ చూపడం లేదని పలువురు నాయకులు, ప్రజలు ఆరోపిస్తు న్నారు. బలిజేపల్లి గ్రామంలో బెల్లంకొండ వెంక టేశ్వర్లు ఇంటి ప్రహరీ గోడకు తెలుగు దేశం నాయకుల బొమ్మలు దర్శనమిస్తున్నా వాటికి రంగులు వేయాల్సిన గ్రామ, మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎన్ని కల కోడ్ పక్కగా అమలు చేయడంలో అధికా రులు అలసత్వం వహిస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల నియమావళిని సక్రమంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అనుమతులు తీసుకున్న వారిదే బాధ్యత

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు జరక్కుండా చూసుకోవాలి

ప్రత్తిపాడు: రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే సంబంధిత కార్యక్రమానికి అనుమతులు తీసుకున్న వ్యక్తిపైనే కేసు నమోదు చేయడం జరుగుతుందని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.శ్రీకర్ తెలిపారు. ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకర్ మాట్లాడుతూ సీ విజిల్ యాప్‌లో ఇప్పటివరకు 21 ఫిర్యాదులు వచ్చాయ ని, వాటిపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వివిధ రకాల అనుమతులకు సంబంధించి ఇప్పటివరకు అత్యధికంగా అరవైకు పైగా అర్జీలు వచ్చాయని తెలిపారు. అయితే కోడ్ ఉల్లంఘనలను మాత్రం సహించ బోమని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు విస్తృత తనిఖీలు చేస్తున్నాయని చెప్పారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాల్లో ఆయా పార్టీల అభ్య ర్థులు ఉల్లంఘనలకు పాల్పడినా, వారిపై ఎలా చర్యలు తీసుకోగలమని, నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు వారిపై కేసులు నమోదు చేయలేమని, అందుకే అనుమతులు తీసుకున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని ఆర్‌ఓ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో కరపత్రాలు పంపిణీ చేయాలన్నా జిల్లా కమిటీ అనుమతి ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి పి.శ్రీకర్